


## అన్న చెల్లెలి అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టెందుకు పయనమౌతున్న చెల్లెళ్లు
పల్లెల్లో పండుగ వాతావరణం

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
28 శుక్రవారం, ఆగస్టు 2026 పేజీలు:17



# ఎస్సీ అభివృద్ధి నిధులను విధిగా ఖర్చు చేయాలి

- ఖర్చు చేయని నిధులను వచ్చే ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ చేయాలి
- ఎస్సీల అభివృద్ధిలో నిర్లక్ష్యం వద్దు
- ఎం.పీ డాక్టర్ మల్లు రవి



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 27 -ప్రజా జ్యోతి**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి జిల్లా కు విడుదలవుతున్న అభివృద్ధి నిధులలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కేటాయించాల్సిన 15 శాతం నిధులను విధిగా ఖర్చు చేయాలని,ఒకవేళ నిర్ణీత కాలంలో నిధులను ఖర్చు చేయడం సాధ్యం కాకపోతే వాటిని నిబంధనల ప్రకారం వచ్చే ఆర్థిక సంవత్స రానికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని నాగర్క ర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.

మిగతా 2 లో

# ఎస్సీల అభివృద్ధి నిధులను విధిగా ఖర్చు చేయాలి

## -ఖర్చు చేయని నిధులను వచ్చే ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ చేయాలి

## -ఎస్సీల అభివృద్ధిలో నిర్లక్ష్యం వద్దు -ఎం.పీ డాక్టర్ మల్లు రవి

మొదటిపేజీ తరువాయి

నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 27-ప్రజా జ్యోతి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి జిల్లా కు విడుదలవుతున్న అభివృద్ధి నిధులలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కేటాయించాల్సిన 15 శాతం నిధులను విధిగా ఖర్చు చేయాలని,ఒకవేళ నిర్ణీత కాలంలో నిధులను ఖర్చు చేయడం సాధ్యం కాకపోతే వాటిని నిబంధనల ప్రకారం వచ్చే ఆర్థిక సంవత్సరానికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని నాగర్క ర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ హాల్లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధ్యక్షతన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్పై సమీక్ష నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్.మల్లు రవి హాజరై జిల్లాలోని ప్రభుత్వ శాఖలకు మంజూరైన,విడుదలైన,ఇప్పటివరకు ఖర్చు చేసిన, ఖర్చు చేయాల్సిన నిధులు,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి కేటాయించిన 15 శాతం నిధుల వినియోగంపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.అనంతరం ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు కేవలం లెక్కల్లో కనిపించకుండా,వాటి ద్వారా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని, ఎస్సీ వర్గాల ప్రజల సామాజిక,ఆర్థిక,విద్యాభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని,గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎస్సీ కుటుంబాలకు అవసరమైన ఆరోగ్యం,రహదారులు,తాగునీరు,పారిశుద్ధ్యం,విద్య,మౌలిక సదుపాయాలు ఇతర అంశాలను గుర్తించి,అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించాలని, ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా, నిర్దేశించిన ప్రయోజనాలకే ఖ ర్చు చేయాలని,ప్రభుత్వం నిర్దిష్ట లక్ష్యంతో నిధులను మంజూరు చేస్తుందని,ఆ నిధులు సకాలంలో ఖర్చు కాకుండా మిగిలిపోతే అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం కావడంతో పాటు ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు ఆలస్యం అవుతాయనని ప్రతి శాఖకు మంజూరైన నిధులపై సంబంధిత అధికారులు పర్యవేక్షణచేసి ఎన్ని మంజూరయ్యాయి? ఎంత విడుదలయ్యాయి? ఎంత ఖర్చు చేశారు? ఇంకా ఎంత నిధులు మిగిలి ఉన్నాయి? ఏ పనులకు ఎంత ఖర్చు చేశారు? ప్రస్తుత నిధుల పరిస్థితి ఏమిటి అనే వివరాలను సమీక్షించుకోవాలని,నిధుల వినియోగంలో పరిపాలన,సాంకేతిక లేదా ఇతర సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవా లని అన్నారు.సమావేశంలో స్పెషల్ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి,జిల్లా అధికారులు,సంక్షేమ శాఖల వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# అన్న చెల్లెలి అనుబంధానికి ప్రతీక...... రాఖీ పండుగ

## - అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు పయనమౌతున్న చెల్లెళ్లు

## - పల్లెల్లో పండుగ వాతావరణం

మహమ్మదాబాద్ ఆగష్టు 27(ప్రజా జ్యోతి )

మహమ్మదాబాద్ మండలం లోని గ్రామాల్లో రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక సందడి కన్పిస్తోంది. తమ అన్న దమ్ములకు రాఖీ లు కట్టెందుకు పుట్టింటికి బయలుదేరుతున్నారు వృతి, వ్యాపార రీత్యా చేసుకుంటున్న అన్న దమ్ములు సైతం సోదరి మణులతో రాఖీ కట్టించుకునేందుకు స్వగ్రామాలకు చేరుకుంటున్నారు.కాలనుగుణంగా రాఖీల రూపం మారుతోంది. చిన్నారుల కోసం కార్టూన్ రాఖీలు, యువత కోసం ఆకర్షమైన డెజైన్ లతో మహమ్మదాబాద్ మార్కెట్ లో లభిస్తున్నాయి. హోల్ సేల్ ధరలో విక్రయిస్తున్నామని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.అయితే రాఖీ రూపం రాఖీ లో ఉన్న ప్రేమ, ఆప్యాయ్యత మాత్రం ఎన్నటికి చెరగనిది. అన్నా చెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు గుర్తుగా నిలిచే రాఖీ పండగ ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని, కుటుంబ బంధాలు మరింత బల పడాలని ఆకాంక్షిద్దాం.

# మల్దకల్ పాఠశాలలో ఘనంగా సామూహిక రక్షాబంధన్

**గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మల్దకల్ లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సామూహిక రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి (ఎంఈఓ) జి.సురేష్ హాజరై విద్యార్థులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకుని అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమ, ఆప్యాయత,సోదరభావం,పరస్పర రక్షణ వంటి విలువలను చాటుకున్నారు. రక్షాబంధన్ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించిన ఎంఈఓ,మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి.సురేష్ మాట్లాడుతూ,రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టుకునే పండుగ మాత్రమే కాదని,పరస్పర ప్రేమ,నమ్మకం,బాధ్యత,రక్షణకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు ఐక్యత, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.



# వి హెచ్ పి ఆధ్వర్యంలో రక్షా బంధన్

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థుల కు రాఖీలు కట్టిన బాలికలు

**మహమ్మాదాబాద్ ఆగస్టు 27(ప్రజా జ్యోతి )**

వి హెచ్ పి ఆధ్వర్యంలో లో గురువారం స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాల లో రక్షా బంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థుల కు రాఖీ లు కట్టి, అన్నా చెల్లెల్ల మధ్య ఉన్న ఆప్యాయ్యత, అనురాగానికి ప్రతీకగా నిలిచారు. విద్యార్థులు కూడా తమ సోదరీ మణుల కు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. వి హెచ్ పి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం విద్యార్థుల్లో మంచి ఉత్సాహం నింపింది. ఈ కార్యక్రమం లో వి ఎచ్ పి మండల అధ్యక్షుడు వేణు గౌడ్, మండల కార్యదర్శి దస్తయ్య, మండల సత్సంగ్ విభాగ్ జనార్ధనాచారి చింతి కేశవులు అధ్యాపకులు పాషా, రఘునందన్, వెంకటయ్య, అల్తాఫ్, విజయ్ భాస్కర్, వరుణ్, మురళి గౌడ్, మహబూబ్, వరలక్ష్మి ముంతాజ్ ఉన్నారు.



# గోపాలదిన్నె,రావులచెరువు గ్రామాలలో ఎస్.ఐ.ఆర్ పై గ్రామసభలు ఓటర్ల జాబితాపై అవగాహన

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 27:**

జోగులంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలో గోపాలదిన్నె,రావులచెరువు గ్రామాల్లో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై గురువారం గ్రామసభ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎంపీడీవో.రమాదేవి,ఆర్ ఐ.మనోహర్ సర్పంచ్,ఉపసర్పంచ్ జీపీఓ.నరసింహులు,బీఎల్ఓలు,బీఎల్ఏలు,గ్రామస్థులు పాల్గొన్నారు. ఎంపీడీవో ఆర్ఐ మాట్లాడుతూ,ఓటర్ల జాబితాలో మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు,అలాగే ఏఎస్డీ జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. క్లెయిమ్స్, అభ్యంతరాల కేసులకు సంబంధించి అవసరమైన నిర్దేశిత గుర్తింపు కార్డులు, ఇంతకుముందు ఇవ్వకపోవడమే మళ్లీ రిపీట్ అవడం జరిగింది. అయితే ఇప్పుడు సరైన పత్రాలు,ఆధారాలను సమర్పించాలని అధికారులు సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని,ఏవైనా అభ్యంతరాలు లేదా మార్పులు ఉంటే నిర్ణీత సెప్టెంబర్ 4వ తారీఖు వరకు గడువులో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.



# సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాఖీ వేడుకలు

**గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల నియోజకవర్గంలోని సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ సరితమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు రాఖీలు కట్టి,స్వీట్లు పంచి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గ ఆడపడుచుగా ప్రతి కష్టంలో అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ సోదరులకు రాఖీలు కట్టిన సరితమ్మ,వారితో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. రాఖీలు కట్టించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సరితమ్మతో పాటు ఆమె కుటుంబానికి ఎల్లవేళలా అండగా, రక్షణగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ,తోడుగా ఉంటారనే విశ్వాసానికి రాఖీ పండుగ ప్రతీక అని అన్నారు. రక్షాబంధన్ గద్వాల నియోజకవర్గ సోదర,సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం అండగా,రక్షణగా ఉంటూ సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,మాజీ తాలూకా,మండల ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: తహసిల్దారు ఝాన్సీ రాణి

**గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఏ ఒక్క ఓటు కూడా కోల్పోకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఝాన్సీరాణి సూచించారు.మల్దకల్ గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్ ఝాన్సీరాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ,అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకూడదని,ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.గ్రామ ప్రజల నుంచి అవసరమైన వివరాలు,సూచనలు స్వీకరించి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ మాట్లాడుతూ,ఎస్ఐఆర్ ప్రక్రియలో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఐ కరీం,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికురాలిని ఢీకొట్టి ఆగకుండా వెళ్లిన కారు

**గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని విష్ణుప్రియ హోటల్ సమీపంలో గురువారం ఉదయం రోడ్డు పక్కన వెళ్తున్న చేనేత కార్మికురాలు చంద్రకళను గుర్తుతెలియని కారు వెనుక నుంచి ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది.ఈ ఘటనలో ఆమెకు గాయాలయ్యాయి.వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో రోడ్డుపై పడిపోయిన చంద్రకళను స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ప్రమాదానికి కారణమైన వాహనం వివరాలు కూడా తెలియరాలేదు.ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి ప్రమాదానికి కారణమైన కారును గుర్తించి,బాధ్యుడిని అదుపులోకి తీసుకోవాలని చేనేత కార్మికులు, స్థానికులు కోరుతున్నారు.బాధితురాలికి న్యాయం జరిగేలా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# బుడ్డారెడ్డిపల్లి గ్రామములో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 27:**

జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం బుడ్డారెడిపల్లి గ్రామములో గురువారం ఉదయం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిని చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిపిఓ నాగరాజు,గ్రామ సర్పంచ్ భర్త రాజు,అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పుందుకూర రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# బీడీ కార్మికులను కూడా పింఛను ఫారంలో చేర్చాలి, బీడీ కార్మికులందరికీ పింఛన్లు ఇవ్వాలి కలెక్టర్ కార్యాలయం ముందు టీయూసిఐ ధర్నా

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త పింఛన్ల దరఖాస్తు ఫారంలో బీడీ కార్మికుల పేర్లు కూడా చేర్చాలని కొత్తగా బీడీ కార్మికులందరికీ పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీ యూ సి ఐ ఆధ్వర్యంలో నారాయణ పేట్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో గారికి వినతిపత్రం ఇచ్చారు.

ఈ ధర్నా లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం )రాష్ట్ర సహాయ కార్యదర్శి జె ఎన్ దేవదానం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి స్వీకరిస్తున్న పింఛన్ల ఫామ్ లో బీడీ కార్మికుల పేరు లేకపోవడంతో అతి పేదలు, అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న బీడీ కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం అన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారులకు బీడీ కార్మికులతో దరఖాస్తు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి బీడీ కార్మికులకు 2000 పింఛన్ ఇవ్వాలని, ఇప్పుడిస్తున్న పింఛన్లు 4000 పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏవో గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు పి. అరుణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బి. నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటి నర్సిములు తదితరులు మాట్లాడారు. జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
28 శుక్రవారం, ఆగస్టు 2026

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక - రాఖీ పండుగ

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ హెచ్ఎం భారతి

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 27( ప్రజా జ్యోతి)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జాజాపూర్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థినులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నీవు నాకు రక్ష నాకు నీవు రక్ష మనమందరము దేశానికి రక్ష నిదానంతో విద్యార్థులు ఆనందంగా ఒకరికొకరు రాఖీలు రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా కట్టుకున్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాకేష్ మరియుపాఠశాలప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ , రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ మధుసూదన్ భాను ప్రకాష్ నరసింహ ప్రతాప్ నర్సింలు రఘురాంరెడ్డి నిర్మల శ్రీదేవి శశిరేఖ మంగళ సంగీత మరియు గ్రామ ఉప సర్పంచ్ లక్ష్మణ్ సురేష్ బుద్ధి శ్రీనివాస్ చంద్రమోహన్ ఆలుగడ్డ రవి శ్రీధర్ లక్ష్మణ్ రవి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా ప్రవీణ్ మాదిగ



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ .**

ఎమ్మార్పీఎస్ వీపనగండ్ల మండలం కమిటీ నూతన అధ్యక్షుడు ప్రవీణ్ మాదిగ ఎన్నికయ్యారు శుక్రవారం అంబేద్కర్ కాలనీలో నిర్వహించిన కమిటీ ఎన్నికల సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కొమ్మ వారి మస్తాన్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందేలా కృషి చేయాలని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం అన్నారు సెప్టెంబర్ 9న వరంగల్ లో నిర్వహఎమ్మార్పీఎస్ జాతి మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశారు ప్రధాన కార్యదర్శి బండారి విష్ణు మాదిగ ఉపాధ్యక్షులు మొలకపల్లి నాగరాజు మాదిగ కోశాధికారి గడ్డమీద రాముడు మాదిగ తదితరులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్న పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయం

## - వైభవంగా పీఠాధిపతి శ్రీ విద్యాదీశ శ్రీపాదుల వారి 70వ,జయంతోత్సవం

**గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల జిల్లా దారూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. 15వ,శతాబ్దంలో శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్ఠించబడిన ఈ ఆలయంలో నేటికీ నిత్య పూజలు కొనసాగుతున్నాయి. ఉడిపి పాలిమారు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 విద్యాదీశ శ్రీపాదుల స్వామిజీ,శ్రీ 1008 విద్యారాజేశ్వర శ్రీపాదుల వారి ఆధ్వర్యంలో 48వ, చాతుర్మాస్య పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామీజీలు మూలరాముల సంస్థాన పూజలు నిర్వహించి,ఏకాదశ విధ హారతులను శాస్త్రోక్తంగా సమర్పించారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



### ఘనంగా స్వామీజీ 70వ జన్మదిన వేడుకలు

ఉడిపి పాలిమారు మఠం పీఠాధిపతి శ్రీ విద్యాదీశ శ్రీపాదుల స్వామివారి 70వ,జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో శాంతి యాగం,హోమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామీజీకి పుష్పాభిషేకం,ముత్యాల కనకాభిషేకం నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆంజనేయ అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు 70 రకాల ఫలహారాలతో కూడిన అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు,మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి అర్చకులు పరిమళాచారి,అర్చకులు ఆర్య వామనాచారి,ఆద్య మద్వాచారి,ఆద్య కిష్టాచారి,దేవస్థాన చైర్మన్ గిరిరావు,ఉడిపి వేద పండితులు,వారి కుటుంబ సభ్యులు,వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ పరీక్షకు పటిష్ట బందోబస్తు

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఈ నెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలీసు అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జేపీ ఎన్ సీ ఇంజనీరింగ్ కళాశాల, ఫాతిమా విద్యాలయ పరీక్షా కేంద్రాలను గురువారం జిల్లా ఎస్పీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల చుట్టూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 200 మీటర్ల పరిధిలో జిరాక్స్, ప్రింటింగ్, ఆన్‌లైన్, మీ–సేవా కేంద్రాల వంటి పరీక్షకు ఆటంకం కలిగించే కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అనధికార వ్యక్తులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా మార్గదర్శక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్రాల పరిసరాల్లో గుంపులు గుమిగూడకుండా చూడాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీసు సిబ్బందికి సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర నిషేధిత వస్తువుల విషయంలో పరీక్షా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందు, పరీక్ష సమయంలో, పరీక్ష అనంతరం కూడా భద్రతా చర్యలు కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులతో తక్షణ సమన్వయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థులు ఒకేసారి బయటకు వచ్చే సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. నిబంధనలు, జిల్లా యంత్రాంగం, పరీక్ష నిర్వాహకుల సూచనలను సమన్వయంతో అమలు చేస్తూ పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణా రెడ్డి, జేపీ ఎన్ సీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కే ఎస్ రవి కుమార్, సెక్రటరీ వెంకట రామారావు, ప్రిన్సిపల్ డా. కృష్ణమూర్తి, ఆర్ ఐ అడ్మిన్ కృష్ణయ్య, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతున్న పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయం

### - వైభవంగా పీఠాధిపతి శ్రీ విద్యాదీశ శ్రీపాదుల వారి 70వ,జయంతోత్సవం

**గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల జిల్లా దారూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. 15వ,శతాబ్దంలో శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్ఠించబడిన ఈ ఆలయంలో నేటికీ నిత్య పూజలు కొనసాగుతున్నాయి. ఉడిపి పాలిమారు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 విద్యాదీశ శ్రీపాదుల స్వామిజీ,శ్రీ 1008 విద్యారాజేశ్వర శ్రీపాదుల వారి ఆధ్వర్యంలో 48వ, చాతుర్మాస్య పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామీజీలు మూలరాముల సంస్థాన పూజలు నిర్వహించి,ఏకాదశ విధ హారతులను శాస్త్రోక్తంగా సమర్పించారు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

**ఘనంగా స్వామీజీ 70వ జన్మదిన వేడుకలు**

ఉడిపి పాలిమారు మఠం పీఠాధిపతి శ్రీ విద్యాదీశ శ్రీపాదుల స్వామివారి 70వ,జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో శాంతి యాగం,హోమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామీజీకి పుష్పాభిషేకం,ముత్యాల కనకాభిషేకం నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆంజనేయ అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు 70 రకాల ఫలహారాలతో కూడిన అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు,మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి అర్చకులు పరిమళాచారి,అర్చకులు ఆర్య వామనాచారి,ఆద్య మద్వాచారి,ఆద్య కిష్టాచారి,దేవస్థాన చైర్మన్ గిరిరావు,ఉడిపి వేద పండితులు,వారి కుటుంబ సభ్యులు,వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో బాలనగర్ బోనాల ఊరేగింపు అమ్మవారికి ప్రత్యేక పూజలు

## నిర్వహించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

బాలనగర్‌లో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాలన గర్ మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ సోదరుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 'పలారం బండి ఊరేగింపు' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతయ్య ఇంటి నుంచి తీసుకువచ్చిన బోనానికి పూజలు చేసిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్, ఆనంద్ గౌడ్ లు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ప్రజలకు మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల ఊరేగింపులో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో ఉత్సవాలను జరుపుకున్నారు. మహిళలు బోనాలతో తరలిరాగా, స్థానిక నాయకులు, యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవీణ్, వినోద్ కుమార్ గౌడ్, బాల్నగర్‌కు చెందిన స్థానిక పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేశారు.



# వ్యవసాయ, వ్యవసాయేతర భూములను గుర్తించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## - గ్రామాల రీసర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలి

**గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో గ్రామాల రీసర్వేపై ప్రత్యేక దృష్టి సారించాలని,వ్యవసాయ,వ్యవసాయేతర భూములతో పాటు 22ఏ కింద నమోదైన భూముల వివరాలను గుర్తించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం భూభారతి,22ఏ,సమగ్ర రీసర్వే తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్‌కుమార్ హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా భూభారతి డేటా ఆధారంగా ఎక్కడైనా 22ఏ ఎక్స్‌టెంట్‌లో తేడాలు ఉంటే వాటిని భూభారతి పోర్టల్‌లోనే పరిష్కరించాలని సూచించారు.వ్యవసాయ,వ్యవసాయేతర భూముల్లో 22ఏ కింద నమోదైన భూములను గుర్తించి,తహసీల్దార్ల నుంచి నిర్ణీత ప్రొఫార్మాలో వివరాలు సేకరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అమలు చేయాలని సూచించారు.ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో సమగ్ర భూ రీసర్వే నిర్వహించాలని,దాని ఫలితాలను పరిశీలించిన అనంతరం అన్ని గ్రామాల్లో రీసర్వే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గద్వాల కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్,అనంతరం వెబ్‌ఎక్స్ ద్వారా జిల్లాలోని రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆయా మండలాల్లో 22ఏ కింద నమోదైన వ్యవసాయ,వ్యవసాయేతర భూములను గుర్తించి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.సాదా బైనామాలకు సంబంధించి పరిష్కరించాల్సిన,తిరస్కరించిన దరఖాస్తులపై స్పష్టతతో చర్యలు తీసుకోవాలని సూచించారు.భూభారతి అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు.జిల్లాలో రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉన్న వివిధ కేటగిరీల్లోని వ్యవసాయేతర భూముల వివరాలను సమగ్రంగా పునఃపరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.గతంలో సమర్పించిన డిసెంబర్ 2025 నాటి వివరాలను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుతం భూముల పరిస్థితిని పరిశీలించాలని సూచించారు.పాత,ప్రస్తుత వివరాల్లో మార్పులు ఉంటే వాటిని గుర్తించి కారణాలతో సహా నమోదు చేయాలని తెలిపారు.భూభారతి పోర్టల్‌లోని సర్వే నంబర్లు,సబ్ డివిజన్ వివరాలను పరిశీలించి తాజా పరిస్థితులను నమోదు చేయాలని చెప్పారు.ఎకరాలు,చదరపు గజాల




వివరాలను కలిపే సమయంలో జరిగిన తప్పులను సరిచేయాలని ఆదేశించారు.తహసీల్దార్లు గ్రామాల వారీగా సవరించిన జాబితాలను సిద్ధం చేసి జిల్లా స్థాయిలో సమీకరించాలని సూచించారు. అవసరమైన సవరణలు పూర్తయిన తర్వాత సంబంధిత అధికారులు సంతకాలు చేసిన తుది ప్రతులను ఆన్‌లైన్‌లో మళ్లీ అప్‌లోడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్,ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ఏడీ నూకరాజు,సబ్ రిజిస్ట్రార్లు,ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నంచర్ల ఉన్నత పాఠశాల లో ఘనంగా రక్షా బంధన్

### విశ్వాహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించిన గ్రామ యువకులు



**మహమ్మాదాబాద్ ఆగష్టు 27(ప్రజా జ్యోతి )**

మహమ్మదాబాద్ మండలం లోని నంచర్ల ఉన్నతపాఠశాల, ప్రాతమికొన్నత పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాల్లో పరస్పరం రాఖీ లు కట్టుకొని రక్షబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఒకరికి ఒకరు రక్షగా ఉండి అందరం దేశానికి రక్షణ గా ఉండాలని విశ్వాహిందు నాయకులు అకాంక్షించారు.ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు క్రమ శిక్షణ తో చదువు కోవాలని తల్లి దండ్రులు పెద్దల పట్ల గౌరవం తో మెలిగి బాగా చదువుకొని భవిషత్తు లో ఉన్నత స్థాయి కి ఎదిగి తల్లి దండ్రులతో పాటు ఊరికి, చదువుకున్న బడికి పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందు పరిషత్ నాయకులు , ఉపాధ్యాయ బృందం యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# తప్పుల్లేని ఓటర్ జాబితా రూపకల్పనే ఎస్ఐఆర్ లక్ష్యం

## - అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలను ఆధారాలతో పరిశీలించి, ఒక ఓటర్ వివరాలను అప్లోడ్ చేసిన కలెక్టర్,వెన్నిచర్లలో నోటీసుదారులతో నిర్వహించిన హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ ఓటర్ జాబితాలోని చిన్నచిన్న తప్పులను సరిచేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా స్పష్టమైన, ఖచ్చితమైన ఓటర్ జాబితాను రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని, అందులో భాగంగానే..నోటీసుదారులతో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు.బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం వెన్నిచర్ల గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లతో బీఎల్వో స్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హియరింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని స్వయంగా పరిశీలించి, ఒక ఓటర్ వివరాలను యాప్ లో అప్లోడ్ చేసిన జిల్లా కలెక్టర్, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న వివరాలు, ఆధారాలు, అభ్యంతరాలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గ్రామ పరిధిలో మూడు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మొత్తం 3010 మంది ఓటర్ల ఉండగా కేవలం 43 మంది ఓటర్లకు చిన్నచిన్న తప్పులను సరి చేసేందుకు నేటి నిర్వహించిన గ్రామ సభకు 43 మంది ఓటర్లు హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ......, ఓటర్ జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమైన పత్రం అని అన్నారు. జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండటంతో పాటు, నమోదైన ఓటర్ల వివరాలు కూడా ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అంశాలపై సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి వివరణలు, అవసరమైన ఆధారాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరికి తన వాదనను వినిపించే అవకాశం కల్పించాలని, వారు సమర్పించే ఆధారాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా జాబితా నుంచి తొలగిపోకూడదు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలు కూడా కొనసాగకుండా చూడాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలోని ప్రతి నమోదును నిబంధనల మేరకు పరిశీలించి, అవసరమైన సవరణలను ఆధారాల ఆధారంగా మాత్రమే చేపట్టాలని సూచించారు.ఓటర్ల పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత ఆధారాలతో వాటిని సరిచేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాల ఉద్దేశాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించి, ఎలాంటి అపోహలకు తావులేకుండా ప్రక్రియను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.హియరింగ్‌కు హాజరయ్యే ప్రతి ఓటరును బాధ్యతాయుతంగా విచారించి, వారు సమర్పించే పత్రాలను పరిశీలించాలని బీఎల్వోలకు సూచించారు. హియరింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిబంధనల అమలు ప్రధానంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి ఒత్తిళ్లు, పక్షపాతాలకు అవకాశం లేకుండా ప్రతి అభ్యర్థనను సమాన దృష్టితో పరిశీలించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి ఓటరు తమ ఓటర్ వివరాలను పరిశీలించుకోవాలని, గ్రామంలో మూడు పోలింగ్ కేంద్రాల పరిధిలో అందజేసిన నోటీసులు తక్కువగానే ఉన్నాయని , ఒకేరోజు నిర్వహిస్తున్న గ్రామ సభ ద్వారా ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఓటర్ జాబితా సవరణకు సంబంధించి ప్రజలకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వాన్ని బీఎల్వోలు అందించాలని తెలిపారు.గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాల ద్వారా ఓటర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, తుది ఓటర్ జాబితా మరింత స్పష్టంగా, ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ జాబితాకు ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి






అధికారి, బీఎల్వో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.వెన్నిచర్లలో నిర్వహించిన హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని నిర్ణీత నిబంధనల ప్రకారం పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు.గ్రామంలో మంచి చెరువు ఉందని, గ్రామంలోని ప్రజలు మంచి పంటలు పండించి జీవనోపాధి లక్ష్యంగారాణించాలన్నారు. గ్రామానికి అవసరమైన మీసేవ కేంద్రాన్ని మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, తాహసిల్దార్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ , బి ఎల్ వోలు సంబంధిత ఎన్నికల అధికారులు, బీఎల్వోలు, ఎన్నికల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరంలో 21 మందికి ఆపరేషన్లు

## - ఆప్తాలామిక్ అధికారి కొొట్ర బాలాజీ

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 27-ప్రజా జ్యోతి**




నాగర్ కర్నూలు జిల్లాలో నిర్వహిస్తున్న 41వ,నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత కలెక్టరేట్లో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆప్తాలామిక్ అధికారి కొట్ర బాలాజీ మాట్లాడుతూ లింగ బేదం లేకుండా మరణించిన వ్యక్తి నుండి 6 గంటలలోపు నల్ల గుడ్డులోని కార్నియాను దానం చేస్తే మరో ఇద్దరికి కంటిచూపు ప్రసాదిస్తుందన్నారు.గురువారం నిర్వ హించిన కంటి వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన 51 మంది కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 21 మందిని కేటరాక్ట్ ఉన్నట్లు గుర్తించి మహబూబ్నగర్ లోని రామ్ రెడ్డి కంటి ఆసుపత్రికి ఆపరేషన్లకు పంపించినట్లు తెలిపారు.రణించిన వ్యక్తి నుండి 6 గంటల్లోపు కంటిదానం చేయదలచిన కుటుంబ సభ్యులు 9440876556 సెల్ నెంబర్లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ అధికారి సుకుమార్ రెడ్డి,సిబ్బంది అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల జంగ్ సైరన్.. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

## - పెండింగ్ డీఏలు, రెండో పీఆర్సీ, సీపీఎస్ రద్దు సహా సమస్యలపై కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వందలాది మంది పాల్గొని ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ గవినోళ్ల రాజీవ్‌రెడ్డి, కన్వీనర్ ఎస్. విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. రెండో పీఆర్సీకి మూడేళ్లు పూర్తయినా ఇప్పటివరకు ప్రకటించకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తెలంగాణలో ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య కార్డులను కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని కోరారు. విద్యాశాఖలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవో 25 ద్వారా ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో దూర ప్రాంతాలకు బదిలీ చేయడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగులు 'జంగ్ సైరన్' మోగించారని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు.



**సెప్టెంబర్‌లో వరుస నిరసనలు:**

సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ కో-చైర్మన్లు కే. రవికుమార్, మదన్‌మోహన్ యాదవ్, టి ఎన్ జీ ఓస్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రానాయక్, నర్సింహులు, కో-కన్వీనర్లు బాలు యాదవ్, చంద్ర నాయక్, నల్లవెల్లి వెంకటేష్, శ్యాంబాబు, జుర్రు నారాయణ, నీరటి కిష్టయ్య, సాయిల్ గౌడ్, చంద్రకాంత్ తదితర జాక్ నాయకులు పాల్గొన్నారు. ధర్నాకు మద్దతుగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఐ. విజయ్‌కుమారి, డిటిఓ శ్రీనివాస్, గంప శ్రీనివాస్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్, ఎలక్ట్రిసిటీ జెఏసి నాయకులు రాఘవేందర్, స్వామి, పాండు తదితరులు ప్రసంగించారు. ధర్నా అనంతరం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిప్రియకు అందజేశారు.



# ఓటర్ల జాబితా సవరణలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి

## ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు అవగాహన కల్పించిన సీఈఓ కార్యాలయ అధికారిణి పద్మజా రాణి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)- 2026 ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించేందుకు ఓటర్లందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయ అధికారిణి జి. పద్మజా రాణి పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభల పర్యవేక్షణకు వచ్చిన పద్మజా రాణికి 75-జడ్చర్ల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) హరిప్రియ స్వాగతం పలికారు. అనంతరం రాజాపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్, సహాయ ఎన్నికల నమోదు అధికారి అధ్యక్షతన 111, 112, 113, 114 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించిన గ్రామసభకు పద్మజా రాణి, అదనపు కలెక్టర్ హరిప్రియతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మజా రాణి మాట్లాడుతూ ఎస్ఐఆర్-2026 ప్రక్రియకు సంబంధించిన పలు కీలక అంశాలను ఓటర్లకు వివరించారు. ప్రతి ఓటరూ తమ ఓటు వివరాలను స్వయంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే, అలాగే ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొని ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఆమె సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఓటర్ల జాబితా మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల తహసీల్దార్, సహాయ ఎన్నికల నమోదు అధికారి రాధాకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

## - సెప్టెంబర్ 1లోగా దరఖాస్తులు సమర్పించాలి

## - అర్హత కలిగిన ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

## - డీఈఓ ఏ. రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 27 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులు అందించేందుకు అర్హులైన ఉపాధ్యాయుల నుంచి ప్రతిపాదనలు, దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ తెలిపారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల ప్రగతికి కృషి చేస్తున్నఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశ్యమని,ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. 2026 సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ ( టీఎస్ ఎంఎస్), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాళ్లు, హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు ఈ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని డీఈఓ తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయడం వంటి అంశాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను అవార్డుల ఎంపికలో పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపారు.జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు దరఖాస్తు చేసుకునే ప్రిన్సిపాళ్లు, హెడ్‌మాస్టర్లకు కనీసం 15 సంవత్సరాల బోధనా అనుభవం ఉండాలని, అలాగే ఉపాధ్యాయులకు కనీసం 10 సంవత్సరాల బోధనా అనుభవం కలిగి ఉండాలని డీఈఓ స్పష్టం చేశారు.అర్హత కలిగిన ఉపాధ్యాయులు తమ సేవలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పొందుపరుస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విద్యారంగంలో వారు అందించిన విశిష్ట సేవలు, విద్యార్థుల ప్రగతికి చేసిన కృషి, పాఠశాల అభివృద్ధిలో పోషించిన పాత్ర తదితర అంశాలను దరఖాస్తులో స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు అర్హత కలిగిన వారు తమ దరఖాస్తులను 2026 సెప్టెంబర్ 1వ తేదీలోగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని డీఈఓ ఏ. రమేష్ కుమార్ సూచించారు.నిర్దేశిత గడువు ముగిసిన అనంతరం వచ్చే దరఖాస్తులను స్వీకరించే అవకాశం ఉండకపోవచ్చని, అందువల్ల అర్హులైన ఉపాధ్యాయులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని డిఇఓ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిఅభినందనీయమన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి అవార్డులతో సత్కరించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహాన్ని, బాధ్యతాభావాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలని ఆయన కోరారు.అవార్డుల ఎంపికకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర వివరాల కోసం అకాడమిక్ మానిటరింగ్ అధికారి బి. కిరణ్ కుమార్‌ను 9010192288 నంబర్‌లో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఏ. రమేష్ కుమార్ సూచించారు.

# విద్యార్థులను మాదకద్రవ్యాల నుంచి కాపాడేందుకు నిరంతర అవగాహన

## - విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి : అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27( ప్రజా జ్యోతి బ్యూరో ):**

విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వ్యసనానికి లోనుకాకుండా పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, ఇతర విద్యాసంస్థల్లో నిరంతరం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని, జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారు చెడు సహవాసాలకు గురికాకుండా తగిన పర్యవేక్షణ ఉండేలా చూడాలని కోరారు. విద్యార్థులకు మాదకద్రవ్యాలు చేరకుండా సరఫరా వ్యవస్థను అడ్డుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల ఆనవాళ్లు గుర్తించినప్పుడు అవి ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎవరి ద్వారా ఎవరికి చేరుతున్నాయనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు బానిసలైతే వారి చదువు, భవిష్యత్తు, వృత్తి అవకాశాలతో పాటు జీవితంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హరిప్రియ హెచ్చరించారు. విద్యార్థులతో పాటు బోధన,



బోధనేతర సిబ్బందికి కూడా క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులు వెలుగులోకి వచ్చినప్పుడు వాటి మూలాలను గుర్తించి, నిబంధనల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల మధ్య సమన్వయం, నిరంతర అవగాహన, పటిష్ట పర్యవేక్షణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ. శ్రీనివాసులు, ఔషధ నియంత్రణ అధికారులు, పోలీసు అధికారులు, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ద్వారా విత్తనోత్పత్తికి ప్రోత్సాహం

## - విత్తనోత్పత్తిని లాభదాయకమైన వ్యాపారంగా చేపట్టేలా అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

సహకార వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్) ద్వారా విత్తనోత్పత్తిని వ్యాపార కార్యకలాపంగా చేపట్టడం, ప్రాజెక్టు అమలు కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్వాలియర్ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఎస్.కె. రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నాణ్యమైన విత్తనం పంటల దిగుబడిని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సహకార వ్యవసాయ పరపతి సంఘాలు విత్తనోత్పత్తిని స్థిరమైన, లాభదాయకమైన వ్యాపార కార్యకలాపంగా చేపట్టేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, శాస్త్రవేత్తలు, రైతులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు, విత్తనాల సంచాలకులు డా. ఎం.వి. నాగేష్ ప్రాజెక్టు లక్ష్యాలను వివరించారు. సహకార సంఘాల ద్వారా నాణ్యమైన విత్తనోత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విత్తనాల ఎంపిక, శాస్త్రీయ సాగు పద్ధతులు, నాణ్యత నియంత్రణ, విత్తనాల శుద్ధి, నిల్వ, సకాలంలో పంపిణీ వంటి అంశాలను వివరించారు. ప్రాజెక్టు నిర్వాహకులు డా. విద్యాధర్ ప్రాజెక్టు అమలు కార్యక్రమాలు, సహకార సంఘాల బాధ్యతలు, వివిధ శాఖల మధ్య సమన్వయం గురించి వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు), సహకార శాఖ, సహకార సంఘాలు, రైతుల సమన్వయంతో ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం సహాయ సంచాలకులు డా. ఎల్. కృష్ణ విత్తనోత్పత్తిలో శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల సూచనల ప్రాధాన్యతను వివరించారు. విత్తనోత్పత్తిలోని వివిధ దశల్లో సహకార సంఘాలు, రైతులకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి మహ్మద్ షఫీ ఉల్లా ఖాన్, నాబార్డు మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి అధికారి షణ్ముఖ చారి, నాబార్డు నారాయణపేట జిల్లా అభివృద్ధి అధికారి మహేందర్, మహబూబ్‌నగర్ జిల్లా సహకార అధికారి కృష్ణ పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల సహకార అధికారులు, రఘునాథరావు తదితరులు హాజరయ్యారు.మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రాల సమన్వయకర్తలు సదస్సులో




పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు, నాబార్డు అధికారులు, సహకార శాఖ అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులతో విత్తనోత్పత్తి అంశాలపై చర్చించారు.ఐదు జిల్లాలకు చెందిన 9 సహకార వ్యవసాయ పరపతి సంఘాల ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, ప్రతినిధులతో పాటు సుమారు 50 మంది రైతులు ఈ సదస్సులో పాల్గొన్నారు. సహకార సంఘాల ద్వారా విత్తనోత్పత్తిని ఆదాయాన్ని సమకూర్చే, స్థిరమైన వ్యాపార కార్యకలాపంగా అభివృద్ధి చేసుకునే అవకాశాలను నిపుణులు వివరించారు. నాణ్యమైన విత్తనోత్పత్తి, ప్రాజెక్టు అమలు విధానం, వివిధ సంస్థల మధ్య సమన్వయం, స్థానికంగా నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, సరఫరాలో సహకార సంఘాల పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సదస్సు ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం, నాబార్డు, సహకార శాఖ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, సహకార సంఘాలు, రైతుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తూ విత్తనోత్పత్తిని రైతులకు, సహకార సంఘాలకు లాభదాయకమైన వ్యాపార కార్యకలాపంగా అభివృద్ధి చేసేందుకు దిశానిర్దేశం లభించింది.

# పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది

## - జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 27 (ప్రజా జ్యోతి)**

పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుందని జిల్లా డా.ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా ఆర్మడు రిజర్వులో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న వెంకట్ నారాయణ ఏఆర్ఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందనలు తెలిపి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏ ఆర్ఎస్ఐ) హోదాకు సంబంధించిన స్టార్స్ అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా,బాధ్యతలు మరింత పెంచుతుందని తెలిపారు.పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిజాయితీ,సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,ఆర్.ఐ రాఘవరావు,సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలి

## బాలానగర్ ఫ్లైఓవర్ పనులు సెప్టెంబర్ 10లోగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన నెలవారీ రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో అధికారులకు నిర్దేశించిన గడువులు, చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సందర్భంగా సమీక్షించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులు, పెండింగ్‌లో ఉన్న అంశాల వివరాలను సంబంధిత అధికారులు అదనపు కలెక్టర్‌కు వివరించారు.బాలానగర్ ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసి సెప్టెంబర్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని హరిప్రియ ఆదేశించారు. జాతీయ రహదారులపై ఉన్న అడ్డంకులను తక్షణమే తొలగించాలని, భవిష్యత్తులో అవి పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.రోడ్డు భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రహదారుల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.గత సమావేశంలో నిర్దేశించిన కార్యాచరణ అంశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ. శ్రీనివాసులు, రహదారులు-భవనాల శాఖ, జాతీయ రహదారుల సంస్థ, పోలీసు, రవాణా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నానో ఎరువుల పై రైతులకు అవగాహన కల్పించాలి

## - క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 27 ప్రజా జ్యోతి**

రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు,నానో ఎరువుల వినియోగంతో పాటు,వాటి ప్రయోజనాలపై విస్తృతం అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి కార్యాలయ సమావేశ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోకోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సహకారంతో నిర్వహించిన నానో యూరియా,నానో డీఏపీ, ఎఫ్.ఎఫ్.ఎస్ యాప్‌పై శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు.నానో యూరియా,నానో డీఏపీ వంటి నానో ఎరువుల వినియోగం,వాటి ఉపయోగాలు,పంటలకు అందించే పోషక విలువలు,వాటి యోగ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని ఎరువులను అవసరానికనుగుణంగా,సమతుల్యంగా వినియోగించేలా రైతులకు సూచనలు అందించాలని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా పథకంపై కూడా గ్రామస్థాయిలో అవగాహన కల్పించి,అర్హులైన రైతులకు రైతు బీమా ప్రయోజనం సకాలంలో అందేలా అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసి,బీమా మొత్తాన్ని త్వరగా రైతుల ఖాతాల్లో జమా అయ్యేలా వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి,పంట పొలాలను సందర్శించడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,పంట పరిస్థితి,సాగులో అవలంబిస్తున్న విధానాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు.ప్రతి వ్యవసాయ అధికారి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి,సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసుకునేవిధంగా క్షేత్రస్థాయిలోఅవఅవగాహన కల్పించి, రైతుల వివరాలను సక్రమంగా నమోదుకావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు,వ్యవసాయ సేవలు సులభంగా అందించే అవకాశం ఉంటుందని ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎరువుల విక్రయాలు,సరఫరా తదితర ప్రక్రియల్లో సాంకేతి పరిజ్ఞానాన్ని వినియోగించడంతో రైతులకు సే వలు సమర్థవంతంగా అందించవచ్చున్నారు.క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను అధికారులు ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు నానో యూరియా,నానో డీఏపీ వినియోగ విధానం,వాటి ప్రయోజనాలు,పంటల్లో వినియోగించాల్సిన విధానం,ఎఫ్.ఎఫ్.ఎస్ యాప్ పని తీరు తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రశేఖర్,కోరమాండల్ జోనల్ మేనేజర్ సంతోష్ రెడ్డి,ఏ.డీ.ఏ,ఏ.ఓలు ఏఈఓలు,కోరమాండల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# వి హెచ్ పి ఆధ్వర్యంలో......

# రక్షా బంధన్

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థుల కు రాఖీలు కట్టిన బాలికలు

**మహమ్మాదాబాద్ ఆగష్టు 27(ప్రజా జ్యోతి )**

వి హెచ్ పి ఆధ్వర్యంలో లో గురువారం స్థానిక ప్రభుత్వజూనియర్ కళాశాల లో రక్షా బంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థుల కు రాఖీ లు కట్టి, అన్నా చెల్లెల్ల మధ్య ఉన్న ఆప్యాయ్యత, అనురాగానికి ప్రతీకగా నిలిచారు. విద్యార్థులు కూడా తమ సోదరీ మణుల కు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.వి హెచ్ పి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం విద్యార్థుల్లో మంచి ఉత్సాహం నింపింది. ఈ కార్యక్రమం లో వి ఎచ్ పి మండల అధ్యక్షుడు వేణు గౌడ్, మండల కార్యదర్శి దస్తయ్య, మండల సత్సంగ్ విభాగ్ జనార్ధనాచారి చింతి కేశవులు అధ్యాపకులు పాషా, రఘునందన్, వెంకటయ్య, అల్తాఫ్, విజయ్ భాస్కర్, వరుణ్, మురళి గౌడ్, మహబూబ్, వరలక్ష్మి ముంతాజ్ ఉన్నారు.





# విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించాలి

## నూతన బోధనా పద్ధతులతో విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల విద్య అందించాలి: అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల విద్యను అందిస్తూ, వారిలో భాషా నైపుణ్యాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వెబెక్స్ ద్వారా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో ఆంగ్ల భాష బోధన, అభ్యసన ప్రక్రియపై అదనపు కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదుల్లో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడంతో పాటు ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడే సంభాషణా




సామర్థ్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయం, సంకోచం లేకుండా ఆంగ్లంలో మాట్లాడేలా పాఠశాలల్లో అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను నిరంతరం పరిశీలిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పరస్పరం ఉత్తమ బోధనా పద్ధతులను పంచుకుంటూ, వాటిని తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. విద్యార్థులను బోధనా ప్రక్రియలో చురుగ్గా భాగస్వాములను చేయడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం, భాషా సామర్థ్యాలను మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రాంతీయ సమన్వయ అధికారులు, సమగ్ర శిక్షా అభియాన్ సమన్వయకర్తలు, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఆంగ్ల భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

- రాఖీ పండుగ సందర్భంగా కలెక్టర్‌కు రాఖీలు కట్టిన సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు

- విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన

- జిల్లా ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన

- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

రాఖీ పండుగను పురస్కరించుకుని నాగర్ కర్నూల్ పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు గురువారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కలెక్టర్‌కు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు రాఖీలు కడుతున్న సమయంలో కలెక్టర్ వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. వారు ఏయే తరగతుల్లో చదువుతున్నారో, పాఠశాలలో విద్యాభ్యాసం ఎలా సాగుతోందో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆసక్తులు, భవిష్యత్తు లక్ష్యాలు, కుటుంబ వివరాలను కూడా తెలుసుకుని వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడ రాఖీ పండుగకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్నాచెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, పరస్పర గౌరవం, ఆత్మీయతను చాటిచెప్పే రాఖీ కుటుంబ బంధాలను బలోపేతం చేసే వారధిగా నిలుస్తుందన్నారు. మహిళలకు భద్రత, గౌరవం ఎంతో ముఖ్యమనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా మానవత్వం, ప్రేమానురాగాలను చాటిచెప్పే రాఖీ పౌర్ణమి భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి రోజున సోదరభావంతో రాఖీలు కట్టుకుని జరుపుకునే ఈ వేడుక భారతీయ సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళలు, సోదర సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్, ప్రతి కుటుంబంలో సంతోషం, సౌభ్రాతృత్వం, ప్రేమానురాగాలు వెల్లివిరియాలని, రాఖీ పౌర్ణమి వేడుక ప్రజల మధ్య ఆత్మీయత, సోదరభావాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్ వారి విద్యాభ్యాసం, ఆసక్తులు, భవిష్యత్తు లక్ష్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు కూడా ఎలాంటి సంకోచం లేకుండా తమ చదువులు, కుటుంబ పరిస్థితులు, పాఠశాల అనుభవాలను కలెక్టర్‌తో పంచుకున్నారు. విద్యార్థులను అభినందించిన కలెక్టర్ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. తమకు ఆసక్తి ఉన్న రంగంలో పట్టుదలతో ముందుకు సాగాలని, క్రమశిక్షణ, సమయపాలన, మంచి నడవడితో విద్య పట్ల అంకితభావంతో పనిచేస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ సందర్భంగా కలెక్టర్‌ను కలిసి రాఖీలు కట్టడం ఎంతో ఆనందంగా ఉందని సరస్వతి శిశుమందిర్ విద్యార్థులు తెలిపారు. కలెక్టర్ తమతో స్నేహపూర్వకంగా మాట్లాడి, చదువులు మరియు కుటుంబ వివరాలను అడిగి తెలుసుకోవడం మరింత సంతోషాన్ని కలిగించిందన్నారు. చిన్నారులు, కలెక్టర్ మధ్య జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్, సరస్వతి శిశుమందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# చేయూత పెన్షన్ దరఖాస్తులకు చివరి గడువు 30వ తేదీ

-అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి:పెద్దమారూర్ గ్రామ సర్పంచ్ కేతాపగ జయమ్మ, లక్ష్మయ్య

**చిన్నంబావి, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**



చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామ సర్పంచ్ కేతాపగ జయమ్మ, లక్ష్మయ్య పత్రిక ప్రకటన ద్వారా గ్రామ ప్రజలకు తెలియజేస్తూ చేయూత పింఛను దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ చివరి గడువు కావడంతో, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన లబ్దిదారులు ఆలస్యం చేయకుండా దరఖాస్తు చేసుకోవాలని పెద్దమారూర్ గ్రామ సర్పంచ్ కేతాపగ జయమ్మ, లక్ష్మయ్య సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా/చేయూత పింఛన్ పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హత కలిగిన వర్గాలకు ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లు అందిస్తోంది. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్కు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అర్హులైన వారు రేపు ఉదయం తమ దరఖాస్తు పత్రాలు, అవసరమైన ధ్రువపత్రాలతో గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగిసిన తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండకపోవచ్చని, అందువల్ల అర్హులైన ప్రతి ఒక్కరూ చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు సమర్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యవర్గం ఆధ్వర్యంలో అర్హులైన లబ్దిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ కేతాపగ జయమ్మ, లక్ష్మయ్య తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణలో ప్రజల భాగస్వామ్యం కీలకం ఎస్ఐఆర్-2026పై గురకొండ గ్రామసభలో అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు ప్రజలు చురుకుగా భాగస్వాములు కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గంలోని గురకొండ గ్రామంలో నిర్వహించిన ఎస్ఐఆర్-2026 గ్రామసభకు అదనపు కలెక్టర్ హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆయన ఎస్ఐఆర్-2026 లక్ష్యాలు, విధివిధానాలు, ప్రక్రియ, ప్రజల భాగస్వామ్యం ప్రాధాన్యతను వివరించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సజావుగా, విజయవంతంగా అమలు కావాలంటే ప్రజలు తమకు సంబంధించిన అవసరమైన సమాచారం, పత్రాలను సంబంధిత అధికారులకు అందించి సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ప్రజలు చురుకుగా భాగస్వాములై అధికారులకు అవసరమైన సమాచారం, పత్రాలను అందించడం ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి సహకరించాలని అదనపు కలెక్టర్ కోరారు. ఎస్ఐఆర్-2026కు సంబంధించి గ్రామస్థులకు ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), ఇతర ఎన్నికల అధికారులను సంప్రదించి అవసరమైన వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సర్పంచ్, గ్రామ పెద్దలు, బూత్ స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
28 శుక్రవారం, ఆగస్టు 2026

# జిల్లా జైలులో భద్రతపై ఎస్పీ డి.జానకి సమీక్ష

## - పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచన

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ పట్టణంలోని జిల్లా జైలును జిల్లా ఎస్పీ దరావత్ జానకి గురువారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. జైలు సూపరింటెండెంట్ కాళిదాస్‌తో కలిసి జైలు పరిసరాలు, భద్రతా విధానాలు, సెక్యూరిటీ పాయింట్లను ఎస్పీ పరిశీలించారు. జైలు భద్రతకు సంబంధించి ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు, అప్రమత్తత పాటించాల్సిన అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.భద్రతా పరంగా అవసరమైన సూచనలు, సలహాలను జైలు సూపరింటెండెంట్‌కు అందజేసిన ఎస్పీ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపాలను గుర్తించి తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. పోలీసు, జైలు శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జైలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ జానకి సూచించారు. ఈ సందర్శనలో జైలు సూపరింటెండెంట్ కాళిదాస్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, జైలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# భూ వివాదంతో వ్యక్తిపై దాడి

**మల్దకల్ ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో భూ వివాదం కారణంగా ఓ వ్యక్తిపై దాడి జరిగిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు మల్దకల్ ఎస్ఐ శ్రీహరి గురువారం తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉలిగేపల్లి గ్రామానికి చెందిన కురువ నర్సింహులు,ఆయన బంధువులు కురువ తిరుమలేష్,కురువ నర్సింహులు,కురువ జయన్నల మధ్య కొంతకాలంగా భూ వివాదం కొనసాగుతోంది.ఈ క్రమంలో బుధవారం రాత్రి భూ సమస్యపై మాట్లాడేందుకు ఫిర్యాదుదారుడు కురువ నర్సింహులు,కురువ జయన్న ఇంటికి వెళ్లాడు.ఈ సమయంలో నిందితులు అతనితో గొడవకు దిగి దుర్భాషలాడుతూ చంపుతామని బెదిరించినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం కురువ తిరుమలేష్ కర్రతో బాధితుడి తలపై కొట్టగా,కురువ నర్సింహులు వీపుపై కర్రతో దాడి చేశాడని,కురువ జయన్న చేతులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు పేర్కొన్నారు.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని అతని భార్య చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించింది.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీహరి తెలిపారు.

# పాత్రికేయుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మహమ్మదాబాద్ ఆగస్టు 27(ప్రజా జ్యోతి )**

మహమ్మాదాబాద్ మండల ఈనాడు పత్రిక జర్నలిస్ట్ దస్తయ్య సతీ మణి ఇటీవల మృతి చెండటం తో విషాదం లో ఉన్న జర్నలిస్ట్ దస్తయ్య కు మహమ్మాదాబాద్ మండల సర్పంచులు 13000 రూపాయల ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు సాయమందించిన వారి లో సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు రాం లాల్, అంజ్యా నాయక్, సోమ్లా, శ్రీనివాస్, రాజు, నర్సిములు, హాజీ, శ్రీనివాస్,, మైబు, రామకృష్ణ, మాణిక్యమ్మ అనంతయ్య కేశవులు ఉన్నారు.

# జడ్చర్ల నియోజకవర్గంలో కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం

## 18 ఏళ్లు నిండిన అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అర్హులైన పౌరులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, సవరణలు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఎన్నికల నమోదు అధికారి హరిప్రియ తెలిపారు. గురువారం జడ్చర్లలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించిన ప్రక్రియపై వారికి వివరించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకునేందుకు ఫారం-6, అనర్హులైన లేదా ఇతర కారణాలతో పేర్ల తొలగింపునకు ఫారం-7, ఓటర్ల జాబితాలో వివరాల మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హ పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా సవరణలు అవసరమైతే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఓటర్ల జాబితా మరింత ఖచ్చితంగా రూపొందేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని హరిప్రియ సూచించారు. తమ పరిధిలోని అర్హులైన పౌరులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో జడ్చర్ల తహసీల్దార్, సహాయ ఎన్నికల నమోదు అధికారి నర్సింగ్‌రావు, అదనపు తహసీల్దార్, జడ్చర్ల పురపాలక కమిషనర్, జడ్చర్ల డిప్యూటీ తహసీల్దార్, 75-జడ్చర్ల నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ పునఃపరిశీలనను వేగవంతం చేయాలి

## బీఎల్ఓలు, బీఎల్ఏల సమన్వయంతో పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలి : సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో నమోదైన చిన్నచిన్న పొరపాట్లను క్షుణ్ణంగా పరిశీలించి సరిచేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ సూచించారు. నిర్ణయించిన గడువులోగా పునఃపరిశీలన ప్రక్రియను పూర్తి చేసి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కోరారు. మహబూబ్‌నగర్ నగరంలోని 49వ డివిజన్ శేషాద్రినగర్‌లో నిర్వహించిన వార్డు సభలో ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా పునఃపరిశీలనపై చర్చించారు. ఈ సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ, బీఎల్ఏ జిల్లా ఇన్‌చార్జి టి. రామారావు గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఓటర్ల వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి బీఎల్ఓ, బీఎల్ఏ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా పునఃపరిశీలనను పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. 49వ డివిజన్ కార్పొరేటర్ ప్రసన్న ఆనంద్ మాట్లాడుతూ బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. పునఃపరిశీలన సందర్భంగా ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే స్థానిక కార్పొరేటర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు లేదా జిల్లా మెజిస్ట్రేట్, కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని నాయకులు సూచించారు. ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ వార్డు సభలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, బీఎల్ఏలు, బీఎల్ఓలు, వార్డు అధికారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# సేవా కార్యక్రమాల నిర్వహణలో సమన్వయం, పర్యవేక్షణకు ప్రాధాన్యత

## - రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు గడువులోగా పూర్తి చేయాలి - అదనపు కలెక్టర్ హరిప్రియ

**మహబూబ్‌నగర్, ఆగస్టు 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**




ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాలను సమన్వయంతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యత్వ నమోదు ప్రక్రియపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సభ్యత్వ నమోదును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అన్ని కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని కమిటీకి ముందుగానే అందించాలని సూచించారు. దీనివల్ల కార్యక్రమాల నిర్వహణలో సమన్వయం, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ కార్యకలాపాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, కమిటీ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ హరిప్రియ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఏ. శ్రీనివాసులు, జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఓ

# పీఎం డీ డీ కే వై లో మెరుగైన పనితీరు ద్వారా జిల్లాకు ఉన్నత ర్యాంకింగ్ సాధించాలి - జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)**





పీఎం డీ డీ కే వై కార్యక్రమం కింద నమోదవుతున్న డేటాను సమగ్రంగా పరిశీలించి, జిల్లాకు మెరుగైన ర్యాంకింగ్ సాధించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. పీఎం డీ డీ కే వై పై ముఖ్య కార్యదర్శి నాలుగు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించనున్న సమావేశానికి ముందుగా నిర్వహించిన సమీక్షలో పలు అంశాలను అధికారులు పరిశీలించారని, ఈ సందర్భంగా పీఎం డీ డీ కే వై పోర్టల్‌లో డేటా నమోదులో కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించామని, కేవలం డేటా ఎంట్రీగా కాకుండా జిల్లాలో శాఖలు చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని సరైన సూచిక కింద నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో పీఎం డీ డీ కే వై పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. ప్రతి శాఖకు సంబంధించిన టార్గెట్, అచీవ్‌మెంట్, అవుట్‌పుట్ ఇండికేటర్లు, అవుట్‌కమ్ ఇండికేటర్లు తదితర అంశాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తమ శాఖకు నేరుగా సంబంధించిన కార్యక్రమాలతో పాటు ఇతర శాఖలతో కలిసి నిర్వహిస్తున్న కార్యక్రమాలు కూడా పీఎం డీ డీ కే వై లో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. శాఖల వారీగా కంపార్ట్‌మెంటలైజేషన్ విధానాన్ని వీడి సమగ్ర దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఉదాహరణకు వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, సహకార, భూగర్భజల తదితర శాఖలు రైతులకు సంబంధించిన అనేక కార్యక్రమాలను సంయుక్తంగా అమలు చేస్తున్నందున, ఆయా కార్యక్రమాల్లో తమ శాఖ పాత్రను గుర్తించి సంబంధిత సూచికల్లో నమోదు చేయాలన్నారు. సహజ వ్యవసాయం, విత్తనాల పంపిణీ, ఉత్తమ వ్యవసాయ పద్ధతులపై రైతు వేదికల్లో నిర్వహిస్తున్న సమావేశాలు, నీటి సంరక్షణ, పాంపాండ్లు, ఇతర జల సంరక్షణ కార్యక్రమాలు వంటి వాటిని కూడా సంబంధిత సూచికల కింద నమోదు చేయాలని సూచించారు. ప్రతి శాఖ తప్పనిసరిగా చేపట్టాల్సిన మూడు అంశాల గురించి ఆమె వివరించారు. టార్గెట్ పరిశీలన: తమ శాఖకు సంబంధించిన టార్గెట్లు కమ్యూనికేట్ అయ్యాయా లేదా పరిశీలించాలి. టార్గెట్ అందకపోతే సంబంధిత శాఖ ద్వారా టార్గెట్ కోసం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ సూచించారు. టార్గెట్ పెంపు ప్రతిపాదనలు: ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ కంటే జిల్లాలో ఎక్కువగా సాధించే అవకాశం ఉన్నట్లయితే, అదనపు టార్గెట్ కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. డేటా సవరణ: పీఎం డీ డీ కే వై పోర్టల్‌లో నమోదైన టార్గెట్ లేదా అచీవ్‌మెంట్‌లో తప్పులు ఉన్నట్లయితే, ప్రశ్నల వారీగా వాటిని గుర్తించి సవరణకు అవసరమైన వివరాలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ అధికారి తమకు సంబంధించిన ప్రతి ప్రశ్నను పరిశీలించి "సూచికకు సంబంధించి మనం ఏం చేశాం? ఇంకా ఏం సాధించవచ్చు? దాన్ని ఎలా మెరుగ్గా నమోదు చేయవచ్చు?" అనే అంశాలపై స్పష్టత కలిగి ఉండాలని సూచించారు. పీఎం డీ డీ కే వై కేవలం డేటా ఎంట్రీ కార్యక్రమం కాదని, జిల్లాలో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వాటి ఫలితాలను ప్రతిబింబించే వేదికగా దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి 202627 సంవత్సరంలో జిల్లాకు మెరుగైన ఫలితాలు, ఉన్నత ర్యాంకింగ్ సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి సాయిబాబా, డీఆర్డీవో వెంకట్ రాములు, వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, సీ పీ వో ఖాఘా వాహన్, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బస్సులు ఆపని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

## - డిపో మేనేజర్ కు గుడిపల్లి గ్రామ ప్రజల వినతి

**నగర్ కర్నూల్ : ఆగస్ట్ 26 - ప్రజా జ్యోతి**

నగర్ కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో బస్సులను ఆపని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గుడిపల్లి,పెద్దాపూర్ గ్రామాల ప్రజ లు,విద్యార్థులు డిపో మేనేజర్ ను కోరుతున్నారు.నాగర్ ర్నూల్ డిపోకు చెందిన కొందరు సిబ్బంది గుడిపల్లి గ్రామంలో బస్సులు ఆపకుండా వెళుతున్నారని ఇటు ప్రజలు,అటు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బస్సులను ఆపని సిబ్బందిపై చర్యలు తీసుకుని బస్సులను తప్పనిసరిగా ఆపేలా ఆదేశాలివ్వాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గంటల తరబడి బస్సుల కోసం వేచి చూస్తున్నా వచ్చిన బస్సులను ఆపకుండా వెళుతుండడంతో కళాశాలలకు,పాఠశాలలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గురువారం దాదాపు 10:30 గంటల సమయంలో గంటల తరబడి బ స్సుకోసం ప్రయాణికులు,విద్యార్థులు ఎదురుచూస్తుండగా వెన్నచర్ల-పెద్దకొత్తపల్లి బస్సు ఆపకుండా వెళ్లడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో బస్సులను ఆపకుండా వెళుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకొని బస్సులను ఆపేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# నేరాల నియంత్రణే లక్ష్యం.. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

గద్వాల ఆగస్టు 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల సీఐ టంగుటూరి శ్రీను ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గద్వాల పట్టణంలోని మెడికల్ కళాశాల పక్కన ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం వద్ద కార్డన్ అండ్ సెర్చ్ (కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొని కాలనీలో నివసిస్తున్న వారి వివరాలను సేకరించారు. కొత్తగా ఎవరైనా వచ్చి నివసిస్తున్నారా,అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారా అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు.సరైన ధ్రువపత్రాలు లేని ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ టంగుటూరి శ్రీను మాట్లాడుతూ,నేరాల నిర్మూలన, ప్రజల రక్షణ,ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.కాలనీల్లోకి కొత్తగా వచ్చిన వ్యక్తులు,నేరస్తులు ఎవరైనా అక్కడ ఆశ్రయం పొందుతున్నారా అనే విషయాలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,అతివేగం,హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని,వీటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.వాహనాలు నడిపేటప్పుడు అవసరమైన అన్ని ధ్రువపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.మహిళలు,చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు,ముఖ్యంగా మహిళలు ఆపద సమయంలో వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని కోరారు.డయల్ 100 స్థానంలో తెలంగాణ పోలీస్ శాఖ డయల్ 112 సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు.112కు సమాచారం అందిస్తే అవసరాన్ని బట్టి పోలీస్,అంబులెన్స్,ఫైర్ సర్వీసులు ఏకకాలంలో స్పందించి తక్కువ సమయంలో సేవలు అందిస్తాయని వివరించారు.ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు.కాలనీ ప్రజలు స్వీయ రక్షణలో భాగంగా స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్ సూచించారు.ఈ కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఎస్ఐలు శ్రీహరి, శ్రీకాంత్,కళ్యాణ్‌కుమార్,నందికర్,శేఖర్‌గౌడ్,జహంగీర్,సర్కిల్ కానిస్టేబుళ్లు,ఏఆర్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.



